# క్రీడలకు సర్కారు పెద్దపీట

- స్పోర్ట్స్ కిట్స్‌లో 11 రకాల పరికరాలు
- ఊరూరా అందజేత
- క్రీడాకారుల్లో ఆనందోత్సాహం



తానూర్‌లో స్పోర్ట్స్ కిట్లను పంపిణీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి (ఫైల్)

భైంసా, అక్టోబర్ 8 : ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నది. క్రీడాకారులను ప్రోత్సాహించేందుకు సీఎం కేసీఆర్ గ్రామానికో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు అధికారులు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్ పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీలకు ఆట వస్తువులు అందజేస్తున్నారు. గతేడాది జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. అందులో వాలీబాల్, ఖోఖో కోర్టు, లాంగ్‌జంప్, సింగిల్ బాల్, డబుల్ బాల్ కోర్టులను సిద్ధం చేశారు. క్రీడాకారులు వ్యాయామం చేసేలా వసతులు కల్పించారు. దీంతో యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ముథోల్ నియోజకవర్గంలో భైంసా మండలానికి 33, కుభీర్‌కు 41, కుంటాలకు 15, తానూర్‌కు 31, ముథోల్‌కు 19, లోకేశ్వరానికి 25, బాసర 14 గ్రామపంచాయతీలకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను అందించారు. కిట్లతో పాటు క్రీడాకారుల కోసం టీ షర్టులు ఉన్నాయి.

**సీఎం కేసీఆర్ దూర దృష్టితో..**

గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ప్రోత్సహించేందుకు సీఎం కేసీఆర్ దూరదృష్టితో చర్యలు తీసుకుంటున్నారు. పల్లె ప్రగతి కార్యక్రమంలో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, హరితహారంలో భాగంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటించారు. దీంతో గ్రామాలు ఆహ్లాదకరంగా మారుతు న్నాయి. మరోవైపు క్రీడాకారుల కోసం ప్రతీ గ్రామంలో తెలంగాణ క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసి అందులో సకల సదుపాయాలు కల్పిస్తున్నారు.

**ఒక్కో కిట్‌లో 11 రకాల ఆట వస్తువులు**

కేసీఆర్ స్పోర్ట్స్ కిట్‌లో 11 రకాల ఆట వస్తువులు సంబంధించిన పరికరాలు ఉన్నాయి. క్రికెట్ బ్యాట్, రెండు జతల బ్యాటింగ్ గ్లౌజులు, జత వికెట్ కీపింగ్ గ్లౌజులు, రెండు జతల బ్యాటింగ్ ప్యాడ్‌లు, ఒక జత వికెట్ కీపింగ్ ఇన్నర్ గార్డులు, ఆరు బంతులు, రెండు జతల ఆర్మ్ గార్డులు, కిట్ బ్యాగ్, నాలుగు సింథటిక్ వాలీబాల్స్, రెండు నెట్‌లు, ఒక సైకిల్ పంప్, మూడు షట్‌ల డంబెల్స్, మెజరింగ్ టేపు, డిస్కస్ త్రో 1.2 కిలోలు, ఆరు టెన్నికాయిట్ రింగ్స్, ఆరు స్కిప్పింగ్ తాళ్లు, మూడు ప్లాస్టిక్ విజిల్స్, ఒకటి స్టాప్ అండ్ గో వాచ్, 75 క్రీడా టీ షర్టులు ఇతర సామగ్రి కిట్లు ఉన్నాయి.

**యువత క్రీడల్లో రాణించాలి**



గ్రామీణ యువత క్రీడాకారుల కోసం కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేయడం సంతోషంగా ఉంది. క్రికెట్, వాలీబాల్, తదితర క్రీడల్లో యువకులు చాలా మంది సత్తా చాటుకొని వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. పల్లెల్లో ఆటలాడేందుకు కేసీఆర్ ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి ఇప్పుడు స్పోర్ట్స్ కిట్లు అందజేయడం క్రీడాకారులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**- తోట రాము**



చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ చేస్తున్న ప్రజా ప్రతినిధులు

## ట్రిపుల్ ఐటీలో మొక్కలు నాటిన అధికారులు

బాసర, అక్టోబరు 8 : బాసర ఆర్జీయూకేటీ ట్రిపుల్‌ఐటీలో ఆదివారం విద్యార్థులు, అధికారులు మొక్కలు నాటారు. జాతీయ సేవా పథకం కింద ఎస్‌బీఐ సీఎస్ఆర్ ద్వారా పంపిణీ చేసిన 4 వేల పండ్ల మొక్కలను నాటినట్లు డైరెక్టర్ సతీశ్ కుమార్ తెలిపారు. జామ, ఉసిర, సపోటా, మామిడి, సీతాఫలం, నేరేడు, పనస, నిమ్మకాయ, రావి తదితర పండ్ల మొక్కలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినే టర్ రాకేశ్‌రెడ్డి, క్యాంపస్ బ్యూటిఫికేషన్ కన్వీనర్ గజ్జల శ్రీనివాస్, అడిషనల్ చీఫ్ వార్డెన్ సుజాత, వార్డెన్లు, ఆధ్యాపకులు, ఉద్యోగులు, సంతోష్, రాజు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి మంజూరు పత్రాల పంపిణీ



గృహలక్ష్మి మంజూరు పత్రాలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ సునీత

కుంటాల, అక్టోబర్8 : సూర్యపూర్‌లో గ్రామ సర్పంచ్ బక్కి సునీత భోజన్న ఆదివారం 12 మంది గృహలక్ష్మి మంజూరు అర్హత పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ కిట్లను యువతకు పంపిణీ చేశారు. పంచాయతీ కార్యదర్శి రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం



సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న నాయకులు

భైంసాటౌన్, అక్టోబర్ 8 : మండలంలోని టాక్లీ గ్రామంలో ఆదివారం సీసీ రోడ్ల నిర్మాణానికి స్థానిక బీఆర్ఎస్ నాయకులు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు సంజీవ్ పటేల్ మాట్లాడుతూ సీసీ రోడ్ల నిర్మా ణానికి ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి రూ. 10 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేసినందుకు సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే విఠల్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పరమేశ్వర్, జీ. గంగాధర్, ఎం. సాయినాథ్, టీ. రాజు, కొండిబా, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి



ఝరి(బీ)లో క్రీడా సామగ్రిని అందిస్తున్న సర్పంచ్ మేకల రమా కాశీనీథ్

తానూర్, అక్టోబర్ 8 : గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలని గ్రామ సర్పంచ్ మేకల రమాకాశీనాథ్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని ఝరి(బీ) గ్రామంలో ప్రభుత్వం సరఫరా చేసిన క్రీడా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రతి గ్రామానికి క్రీడా సామగ్రిని అందజేస్తున్నదని పేర్కొన్నారు. ఉప సర్పంచ్ సయ్యద్ చాంద్ పాషా, పంచాయతీ కార్యదర్శి విక్రమ్, బీఆర్ఎస్ నాయకులు ఆసమ్ మాధవ్, గైక్వాడ్ సాయినాథ్ పాల్గొన్నారు.

## ఘనంగా పాదుక దర్శన కార్యక్రమం



హాజరైన భక్తులు

ముథోల్, అక్టోబర్ 8 : మండల కేంద్రంలోని బస్వ గార్డెన్‌లో అనంత విభూషిత్ జగద్గురు రామానంద చార్య, నరేంద్ర చార్యజీ మహారాజ్ మహారాష్ట్ర పాదుకల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు భవ్య దివ్య శోభాయాత్రను ప్రధాన వీధుల గుండా నిర్వ హించారు. సామాజిక ఉపక్రమాలు, భక్తి కార్యక్రమాలు, ప్రవచనాలను జరిపారు. ఎమ్మెల్యే విఠల్ రెడ్డితో పాటు, పలువురు వీఐపీలు, భక్తులు పాల్గొని స్వామి వారి పాదుకలను దర్శించుకు న్నారు. పాదుక దర్శనం మహా అదృష్టంగా భావిస్తున్నామని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి తెలిపారు. ప్రజల్లో భక్తిభావన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడుతాయని పేర్కొన్నారు. ప్రజలు ప్రవచనాలు శ్రద్ధగా వినాలని కోరారు. దర్శనానికి వచ్చిన భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు జిల్లా సేవా సమితి ఆధ్వర్యంలో చేపట్టారు.



చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ చేస్తున్న ప్రజా ప్రతినిధులు

## ఐలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ

కుంటాల, అక్టోబర్ 8 : మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో చాకలి ఐలమ్మ విగ్రహం ప్రతిష్ఠాపనకు ఆదివారం ప్రజాప్రతినిధులు భూమి పూజ చేశారు. ఎంపీపీ అప్క గజ్జారాం, గ్రామ సర్పంచ్ సమతా వెంకటేశ్, బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ పడకంటి దత్తు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొంతల పోశెట్టి, జాగృతి అధ్యక్షుడు భోగ లక్ష్మణ్, రజక సంఘం అధ్యక్షుడు అరిగెల శంకర్, కోశాధికారి సదాశివ్, ఉపాధ్యక్షుడు ఎల్డా సురేశ్, కల్యాణ్, కాశీరాం, గజేందర్, నాయకులు సబ్బిడి గజేందర్, వెంకట్ రావు, రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.